


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 160 | ఆదివారం 20 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 160 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 SUNDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ: మంత్రి లోకేశ్

- 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ లక్ష్యమన్న మంత్రి
- ఏపీ ఆర్థికాభివృద్ధిలో సీఏలు భాగస్వామ్యం కావాలన్న లోకేశ్
- జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్ వస్తోందని వెల్లడి
- ఐసీఏఐ 'స్ఫూర్తి' మెగా కాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ప్రసంగం




అమరావతి: ది ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నవ్యోత్సాహంతో ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన 'స్ఫూర్తి' పేరుతో నిర్వహించిన మెగా సీఏ విద్యార్థుల సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10 లక్షల మందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతియేటా 2 లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ.

**సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబ సభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధతతో కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సీఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు**

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్ల కంటే ఎక్కువగా సీఏలను తయారు చేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10 వేల మంది సీఏ చదువుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్డర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుంచి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

**ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం**

సీఏ వృత్తి పన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష. కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్లు సాధించాలన్నది ఏపీ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85 శాతం కాగా, 2047 నాటికి 6.67 శాతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

**క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు**

సౌత్ ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పు కోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళుతున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్ఎస్ఆర్, సత్వ జీసీసీతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

**చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75 ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటీ, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి. టీడీపీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

**సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్**

నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టీక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాం. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలి... అంటూ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి. ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ ఎన్. రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసి యేషన్ గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ చింతా రఘునందన్, వైస్ ఛైర్మన్ బి. ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడే విధానాన్ని జగన్ మార్చుకోవాలని అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని... అధికారుల అంతు చూస్తామని జగన్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైళ్లకు వెళుతున్నారని చెప్పారు. వైసీపీ హయాంలో రూ. 420కి నెయ్యి కొని తిరుమలలో లడ్డూలు తయారు చేశారని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 320కి కొంటారా? అని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు ఎందుకు జైళ్లకు వెళుతున్నారో జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. లోకేశ్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేశారో రికార్డులను వెనక్కి తీయిస్తే వారి అరాచకాలు బయటపడతాయని చెప్పారు. ప్రభుత్వాన్ని బెదిరించినంత మాత్రాన ప్రజలు మిమ్మల్ని నమ్మరని... మీరు మళ్లీ అధికారంలోకి రావడం కలేనని వీర్రాజు అన్నారు. 2029లో కూడా కూటమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గొయ్యి కూడా పూడ్చలేదని విమర్శించారు.గతంలో తనను గుడివాడకు వెళ్లకుండా అడ్డుకున్నారని చెప్పారు. తాను రామతీర్థం నుంచి కపిలతీర్థం వెళ్లడానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతించలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్నంత గౌరవం తెలంగాణపై కూడా ఉందని చెప్పారు. ఏపీలోని అన్ని పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని కోరారు.

# ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు: మంత్రి నిమ్మల




అమరావతి: ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు. "మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది" అని నిమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి: సీఎం చంద్రబాబు



తిరుపతి: రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు.ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు."అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తాం. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తాం.నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయలేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లీ పెరిగిన వరద



అమరావతి: ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణానది నిండుగా ప్రవహిస్తోంది. జూరాల ప్రాజెక్టు 15 గేట్లను ఎత్తివేశారు. దీంతో, శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద నీరు చేరుతోంది.శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులుగా ఉంది. డ్యామ్ నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా... ప్రస్తుత నీటిమట్టం 196.561గా ఉంది. వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టు గేట్లను మళ్లీ ఎత్తే అవకాశం ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ వైపు విద్యుత్ కేంద్రాల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

# సిట్ కార్యాలయంలో విచారణకు హాజరైన ఎంపీ మిథున్ రెడ్డి



అమరావతి: మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఏ4గా ఉన్న మిథున్ రెడ్డి విజయవాడలోని సిట్ కార్యాలయానికి వెళ్లారు. విచారణ నుంచి మినహాయింపు కోసం, ముందస్తు బెయిల్ కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. ఎంపీ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. శుక్రవారం మరోమారు పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తోసిపుచ్చింది. దీంతో ఎంపీ మిథున్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. ఎంపీ విచారణ సందర్భంగా సిట్ కార్యాలయం వద్ద అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయుటకు పి4 దోహద పడుతుంది

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 19: పి4 విధానం ద్వారా నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. శనివారం, నందిరాజు తోట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 పద్ధతిలో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయవచ్చు అనే విధానాన్ని ఆయన రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. నందిరాజు తోట మరియు హైదరపేట గ్రామాలలో గతంలో 83 మందిని బంగారు కుటుంబాలుగా చేర్చడం జరిగిందని వారిలో సర్వే అనంతరము 16 కుటుంబాలను బంగారు కుటుంబాలను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కొత్తగా 39 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనది అన్నారు. ఇప్పటివరకు రెండు గ్రామాలలో 106 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనదని వారిలో 12 కుటుంబాలు షెడ్యూలు తెగలకు(ఎస్.టి) చెందిన వారిని, 57 కుటుంబాలు షెడ్యూల్ కులాలకు( ఎస్ సి ) చెందిన వారని, 36 కుటుంబాలు వెనుకబడిన తరగతులు( బిసి ) చెందిన వారిని, ఒక కుటుంబం ఇతరులకు( ఓసి ) చెందిన వారని ఆయన తెలిపారు.నందిరాజుతోట గ్రామంలో సుమారు 1050 కుటుంబాలు ఉన్నాయని, ఇక్కడ 3 వేలు పైచిలుకు జనాభా నివసిస్తున్నారని ఆయన అన్నారు. ఆదాయ విషయంలో తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు లెక్కల ప్రకారం 150 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఇదే గ్రామంలో కొంత ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 16 మంది మార్గదర్శకులుగా ముందుకు వచ్చారని తెలిపారు. ఈ మార్గదర్శకులు ఒక్కొక్కరికి రమారమి 10 కుటుంబాల చొప్పున దత్తత తీసుకొని వారికి సహాయం చేయడానికి ఆలోచన చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు ఎన్నికైన కుటుంబాల యొక్క స్థితిగతులను, వారి అవసరాలను, ఆదాయాలను గురించి ప్రతి ఒక్కరిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మార్గదర్శకులుగా ముందుకు వచ్చిన 16 మంది యొక్క స్థితిగతులు, వారు బంగారు కుటుంబాలకు చేసే సహాయం గురించి ఆయన అడిగి తెలుసు కున్నారు. గ్రామస్థాయి కమిటీ,మండల స్థాయి కమిటీ లో ఎక్కడా కూడా తప్పులు జరగకుండా బంగారు కుటుంబాలను నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలకు సహాయం చేసే విధానంలో మార్గదర్శకులను బలవంతం చేసే పద్ధతి ఈ కార్యక్రమంలో లేదని ఆయన తెలిపారు. మార్గదర్శకులు డబ్బే కాకుండా మంచి సలహాలు, సూచనలు ఇచ్చి కూడా ఆ బంగారు కుటుంబాలను ప్రోత్సహించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి జీవితంలో మాట సహాయం ఎంతవరకు ఉపయోగపడిందో వాటిని ఉదాహరణ కింద మార్గదర్శకులకు, బంగారు కుటుంబాలకు వివరించారు. మానవ జీవితంలో ఇతర వ్యక్తుల సహాయం అవసరం ఉంటుందని అన్నారు. మార్గదర్శకులకు బంగారు కుటుంబాలను ఏ విధంగా సహాయం చేయాలో ఆయన తెలిపారు. చేయూత అందించడమే మార్గదర్శకుల యొక్క పని అని, డబ్బు అందించడం అనేది చిట్ట చివరి విషయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గారు తలపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని పూర్తిగా నమ్ముతున్నానని ఆయన అన్నారు. మార్గదర్శకులు వారికి కేటాయించిన బంగారు కుటుంబాలతో ఒక గ్రూపు ఏర్పాటు చేసుకొని వారి యొక్క అవసరాలను తెలుసుకొని వాటిని తీర్చాలని ఆయన అన్నారు. నీడ్ బేస్డ్ సర్వే సోమవారం నుండి మొదలు పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలకు ఎన్నికైన కుటుంబాలకు వెళ్లి వారి యొక్క



అవసరాలను తెలుసుకొని వారి అవసరాలను యాప్ లో నిక్షిప్తం చేయాలని ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలలో సర్వే మేరకు మార్పులు, చేర్పులు చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, సిపిఓ షోలేమ్ రాజు, బీసీ సంక్షేమ అధికారి శివలీల, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:ఏఆర్ డిఎస్పి




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 19: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, పోలీస్ కార్యాలయాల్లో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు, కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. పబ్లిక్ ప్రదేశాలు, ప్రకృతిలో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిరోధించడం, పర్యావరణ అభివృద్ధి, పరిశుభ్రమైన వాతావరణం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు.



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పశువులు, పక్షులు, సముద్ర జీవులు ప్లాస్టిక్ వస్తువుల వలన మృత్యువాత పడుతున్నాయని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్రకృతికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్వతహాగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు.




# కోలాహలంగా నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పునః ప్రారంభం

- ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- అబ్దుల్ కలాం నందివెలుగు బ్రిడ్జిగా నామకరణం
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి బ్రిడ్జి పున: ప్రారంభం
- చంద్రబాబు, పెమ్మసానికి ప్రత్యేకత కృతజ్ఞతలు చెప్పిన ఎమ్మెల్యే నసీర్
- 6-8 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి




గుంటూరు,జూలై 19(రాయల్ జర్నలిజం) గుంటూరు-డెల్టా ప్రజల కల నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులను కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి శనివారం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో కూటమి నేతలు, కార్యకర్తలు స్థానిక తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుల వారి కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వెళ్లారు. జై చంద్రబాబు, జై పెమ్మసాని, జై నసీర్ అంటూ నినాదాలు చేసుకుంటూ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నందివెలుగు బ్రిడ్జిగా నామకరణం చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా నిలిచిన బ్రిడ్జి పనులకు తిరిగి ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పాత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇటుక కూడా వేయని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. 6%-%8 నెలల్లో బ్రిడ్జి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు వేగంగా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి రోజూ వేలాది మంది ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కార





మార్గం చూపించనున్నామని తెలిపారు. అర్ధంతరంగా నిలిచిపోయిన నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గత ఐదేళ్లలో తాము పోరాటాలు చేశామని, అయితే కనీసం పట్టించుకోలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి ఆర్ఓబీ ప్రాజెక్ట్ కు ముందడుగు పడిందని చెప్పారు. వెంటనే రీ%-%ఎస్టిమేషన్, నిధుల మంజూరుకు చేయించారని అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన విధ్యుత్ ను అందించాలి




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 19: అంతరాయాలు లేకుండా లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అందుకు అధికారులు అందరూ నిరంతరం కృషి చేయాలని సెంట్రల్ పవర్ కార్పొరేషన్ సిఎండి పి.పుల్లారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్




కళాశాలలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానికంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో స్మార్ట్ మీటర్ల పై అపోహలు తొలగించాలని తెలిపారు. పిఎం సూర్య గర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రజలకు మరింత అవగాహన కలిగించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి, ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్ తగ్గించేవిదంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ఏ.మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్సు ఎస్.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ప్రాజెక్ట్ మూర్తి, బాపట్ల జిల్లా %రాజు% జి.ఆంజనేయులు, బాపట్ల జిల్లా ఈఈ లు, డిప్యూటి ఈఈ లు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.



# ఏడాది లోపే గ్రామా రహదారి అభివృద్ధికి భూమి పూజ

గుంటూరు,జూలై 19(రాయల్ జర్నలిజం) గుంటూరు ఇవి కేవలం రహదారులు కాదు. గ్రామ అభివృద్ధికి, రైతుల రవాణాకు, విద్యార్థుల భద్రతకు బలమైన మౌలిక వేదిక. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే గ్రామాల రహదారి అభివృద్ధికి శంకుస్థాపనలు చేపట్టింది." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.గ్రామాల కనెక్టివిటీకి శక్తివంతమైన మార్గాల రూపకల్పనకు పునాది ప్రధాన రహదారి పనులకు నిధులు మంజూరుఉప్పలపాడు - నంబూరు - గోళ్లమూడి %-% కాజా రహదారికు రూ.1.90 కోట్లు (నాబార్డు) నిధులతో, అలాగే డీబీ పాలెం - తంగెళ్లమూడి - అనుమర్లపూడి రహదారికి రూ.98 లక్షలతో నిర్మాణం కానున్న రహదారులకు కేంద్ర మంత్రి పెమ్మసాని , ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తో కలిసి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. డా పెమ్మసాని మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులను సమీక్షించి, తక్షణమే రివైజ్డ్ ఎస్టిమేట్లు సిద్ధం చేయడం జరిగింది.టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేయడం మన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం రాష్ట్ర వాటా లేకుండానే కేంద్రాన్ని ఒప్పించి పూర్తి నిధులు తీసుకురాగలిగాం. రహదారులు పూర్తయితే వందలాది మంది గ్రామస్తులకు, రైతులకు, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూసంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గ్రామ రహదారుల కల నెరవేరింది ఎంపీగా బాధ్యత చేపట్టిన వెంటనే పెమ్మసాని చొరవ ఈ రహదారులకు నిధులు కేటాయింపు చేశారు. రైతులు, మహిళలు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచిన ప్రణాళికా పరంగా దృష్టి సారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, పొన్నూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వడ్రణం మార్కండేయులు బాబు మరియు కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తే ఇక క్రిమినల్ కేసులే....




### సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ

### మానవ మనుగడకు పెనుభూతం ప్లాస్టిక్ వినియోగం : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్ల




రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 19: "స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర" కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాన్ని వివరిస్తూ అవగాహన ర్యాలీని శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకం, భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని ప్రేమిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు పెద్దపెట్టున నినదించారు. ర్యాలీలో 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా చెత్త డంపింగ్ యార్డు వద్దకు చేరుకున్న వేలాదిమంది విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరించారు. ఈ తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించరాదన్నారు. చెత్తతో భూమి, వాయువు, జలాలు కాలుష్యం గాకుండా ప్రజలు, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులు చైతన్యంతో భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. భూమిలో కుళ్ళిపోయే వ్యర్థాలు ఒక బుట్టలో, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరొక బుట్టలో వేసేలా మీ ఇంటి నుంచి వ్యర్థాలను విభజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు కలిసి పారిశుద్ధ్య కార్మికులను పుష్పమాలతో సత్కరించారు. క్యాన్సర్ వ్యాధికి కారణమయ్యే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రకటించారు. ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు మార్గనిర్దేశం చేశామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమైనదనే విషయం ప్రజలు గుర్తించాలన్నారు. పశు వులు, మత్స్య సంపద మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను 70 శాతం జిందాల్ కు తరలించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమంపై దృష్టి సారించామన్నారు. దశాబ్దాలుగా ప్లాస్టిక్ కవర్లు, సంచులు వినియోగించే అలవాటును ప్రజలు మార్చుకోవాలన్నారు. భావితరాల కోసం నేటి యువత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రకృతికి ఎలాంటి హానిలేని శ్రేయస్కరమైన గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి విద్యార్థులు ఎదగాలని ఆయన సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు పూర్తిగా నిలిపి వేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణలో జిల్లా కలెక్టర్ బాగా పనిచేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలన్నారు. ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను ప్రజలు గుర్తించి, నిలిపివేయాలన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని ఆయన కోరారు. రానున్న తరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టాలను ఎవరు ఉల్లంఘించారాదన్నారు. ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. సమాజమే దేవాలయంగా భావిం చాలాన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, అమ్మకాలు, వినియోగం వద్దు బ్రో అంటూ విద్యార్థులకు సూచించారు. కుళ్లిపోయే స్వభావం ఉన్న వాటిని, లేని వాటిని ఇంటి వద్ద నుంచి వేరు చేయాలని బుడ చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. ప్లాస్టిక్ పదార్థాలకు కుళ్లిపోయే స్వభావం లేనందున నష్టం అపారంగా ఉందన్నారు. నాగరికత మనిషి మనుగడకు ప్రమాదంగా మారిందన్నారు. వాటిని గుర్తించి, సమాజాన్ని కాపాడుకునేలా జాగ్రత్తగా మెలగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని జిల్లా రెవిన్యూ అధికారి, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. మనం నివాసం నివసించే చుట్టు పక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మానవ మనుగడకు పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఆర్డీవో గ్లోరియా, సిపిఓ షాలేమ్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.








# సాగునీరులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్




భీమవరం (రాయల్ జర్నలిజం)జులై 19 :సార్వా సీజను ప్రారంభమైంది నారుమడులు, ఊడ్పులు ముమ్మరంగా పనులు జరుగుతున్నవి జిల్లాలోని చాలా మండలాల్లో నారుమడులకు, ఊడ్పు ఊడ్చడానికి నీరులేక రైతాంగం తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా జలవనరుల శాఖామంత్రి నిమ్మలరామానాయుడుగారి నియోజకరవ్గంలో యలమంచిలి మండలంలో సాగునీరు కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఆచంట, పోడూరు,పెనుమంట్ర, వీరవాసరం ఈవిదంగా జిల్లాలో 7,8 మండలాల్లో నారుమడులు బీటలు తీసిన పరస్తితులు కనబడతున్నాయన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వం వైఫల్యమే తప్ప మరొకటి కాదన్నారు. దీనిని అధికారులు,ప్రభుత్వం ప్రకృతివైపల్యం అని దాటేస్తున్నారు. ఒక పక్క ఉత్తరాదిన వర్షాలతో గోదావరిలో నీటి ఉదృతి పెరిగిందని వార్తలొస్తున్నాయి ఒకపక్క రైతాంగానికి సాగునీరులేదనడం అంటే ఇది ఎవరి వైఫల్యమో ఆలోచించాలని అన్నారు. వేసవిలో పంటబోదులు, పంట కాలువలు పూడికలు తీయకుండా నిర్లక్ష్యం చేయడంల వల్లే ప్రతి ఏటా ఈ సమస్య ఎదురౌతుందన్నారు. ఒక పక్క ఎరువులు, విత్తనాలు ధరలు విపరీతంగా పెరిగి పెట్టుబడి పెరిగింది మరో ప్రక్క సాగునీరు అందక ఇంజన్లతో వేలకు వేలు డీజిల్ కొనుగోలు చేసి సాగుచేయాల్సిన పరిస్థితులు ఏర్పడిరదన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక ఉత్పత్తి వ్యయం పెరిగిపోయి రైతులు వ్యవసాయం వదులుకోవల్సిన పరిస్తితులు ప్రభుత్వాలు తెస్తున్నాయన్నారు. వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి సార్వాకు సాగునీటి కొరత లేకుండా చూడాలని గోపాలన్ అన్నారు.

**ఆస్తిపన్ను పెంపు సరికాదు జిల్లా కార్యదర్శి జె.ఎన్.విగోపాలన్**

మోడీ తీసుకువచ్చిన మున్సిపల్ చట్టంలోని సవరణ పలితగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో వచ్చిన విలువ అధారిత ఆస్తిపన్నుతో ప్రజలపై విపరీతంగా పన్ను బారం పడిరది.ప్రస్తుతం ఉన్న ఆస్తిపన్నుపై ౹ 20 శాతం పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు దానికి సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి అటువంటి ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని గోపాలన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తాం సందపదు పెంచుతాం ప్రజలందరికీ పంచుతాం బహిరంగంగా పదే పదే చంద్రబాబుగారు ప్రజానీకానికి నమ్మించి మోసం చేయడమే అన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలు వేసింది కూటమి ప్రభుత్వం వస్తే తగ్గిస్తాయి అనే నమ్మకంతో ప్రజలు ఓట్లేస్తే మళ్ళీ పాత విధానాలనే కొనసాస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలపై మరింత భారాలు మోపుతోందని గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. 20శాతం ఆస్తి పన్ను పెంచితే జిల్లాలో కోటి 10లక్షల అదనపు భారం పడుతోందన్నారు.

# జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం (రాయల్ జర్నలిజం)జులై 19 :స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రతి నెల మూడో శనివారం నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం భీమవరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మావుళ్ళమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గత 6 నెలలుగా పశ్చిమగోదావరి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు వల్ల కలిగే హాని గురించి, ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం కావాలన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, నీటి బాటిల్ కవర్లు వాడకం చాలా ప్రమాదకరమని వాటిని వినియోగించటం వలన రోగాలను మనమే కొని తెచ్చుకోవటం జరుగుతుందని అన్నారు. వీటి నియంత్రణ చేయుటకు మొదటగా భీమవరం పట్టణం నుండి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులను పేపర్ కవర్లను వాడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధంలో భాగస్వాములు కావాలని అన్నారు. బయో ప్రొడక్ట్స్ తో తయారు చేసిన వస్తువులు వినియోగించడం వలన రోగాల బారిన పడకుండా ఉండవచ్చును అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ అధికారులు సచివాలయాల సిబ్బంది ప్రతిరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగించిన విక్రయించిన జరిమానాలు విధించాలన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భీమవరం మావుళ్ళమ్మ గుడి సమీపంలో కొన్ని షాపులు, పండ్ల దుకాణాలను జాయింట్ కలెక్టర్ సందర్శించి షాపుల యజమానులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. పట్టణంలో బస్టాండు, కేశవరావు హై స్కూల్ ప్రాంతాల్లో పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయుటకు జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఏ. రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు, తాహసిల్దార్ రావి రాంబాబు, స్వచ్ఛంద సంస్థ కంతేటి వెంకటరాజు, మావుళ్ళమ్మ టెంపుల్ కార్య నిర్వహణ అధికారి, వర్తక సంఘాల సభ్యులు, షాపులో యజమానులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఏపీలో లులు మాల్ ఏర్పాటు.. ఆ నగరంలో రూ.1,222 కోట్లతో




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు లులు గ్రూప్ గుడ్ న్యూస్ చెప్పింది. విశాఖ, విజయవాడలో లులు మాల్స్ ఏర్పాటు చేయనున్నారు. విజయవాడలో మాల్ కోసం గవర్నర్‌పేట-2 ఆర్టీసీ డిపో స్థలాన్ని కేటాయించనున్నారు. దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీతో చర్చలు జరుపుతోంది. ఈ మాల్ రావడం వల్ల ఎన్నో ఉద్యోగాలు వస్తాయి. అసలు ఈ స్థలం ఎవరిది? దీని వెనుక ఉన్న కథేంటి? మాల్ వస్తే విజయవాడ ఎలా మారుతుందో చూడాలి!ఆంధ్రప్రదేశ్‌కు లులు గ్రూప్ తీపికబురు చెప్పింది.. రాష్ట్రంలో లులు మాల్ ఏర్పాటుపై ఫోకస్ పెట్టింది. లులు ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం, విజయవాడలో మాల్స్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ రెండు చోట్ల కలిపి రూ.1,222 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 1,500 మందికి ఉపాధి లభిస్తుంది. అయితే విజయవాడలో మాల్ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయింపు చేసింది. విజయవాడలో త్వరలో లులు మాల్ రానుంది. ఈ మేరకు గవర్నర్‌పేట-2 ఆర్టీసీ డిపో స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించనున్నారు. గవర్నర్‌పేట-2 డిపో స్థలాన్ని లులు మాల్ కోసం ఎంపిక చేయగా.. ఆ స్థలాన్ని తమకు ఇవ్వాలని ఏపీఐఐసీ ఆర్టీసీని కోరింది. దీనిపై ఆర్టీసీ యాజమాన్యం పరిశీలన చేస్తోంది. ప్రభుత్వ పెద్దలు కూడా ఈ స్థలాన్ని లులు మాల్‌కు ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది.ఎస్ఐపీబీ (రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి) సమావేశం నిర్వహించగా.. లులు ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రాజెక్టులకు సంబంధించి కూడా ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్‌పేట-2 స్థలాన్ని లులు మాల్‌కు త్వరలోనే కేటాయించనున్నారు అంటున్నారు. అయితే గతంలో నగరపాలక సంస్థ ఐరన్ ఈ స్థలంలో స్క్రాప్ మెటీరియల్‌తో బొమ్మలతో పార్క్ ఏర్పాటు చేసింది. అయితే ఈ స్థలాన్ని కూడా లులు మాల్‌కు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు.లులు మాల్ ఏర్పాటు చేయాలనుకుంటున్న విజయవాడ సమీపంలోని గవర్నర్‌పేట-2 డిపో స్థలం సుమారు 5 ఎకరాల్లో ఉంది. ఇక్కడ గవర్నర్‌పేట-2తో పాటుగా గవర్నర్-1 డిపోకి చెందిన బస్సులు ఉంటాయి. అంతేకాదు గవర్నర్ పేట 1, 2 డిపోల మేనేజర్ల కార్యాలయాలు కూడా ఇక్కడే ఉన్నాయి. లులు మాల్ కోసం ఈ స్థలాన్ని ఇస్తే కనుక ప్రత్యామ్నాయంగా గొల్లపూడి దగ్గర ఉన్న 5 ఎకరాల భూమిని ఆర్టీసీకి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. గొల్లపూడికి సంబంధించిన ఆ భూమి వివరాలను ఇప్పటికే ఆర్టీసీకి తెలియజేశారు అధికారులు.ప్రస్తుతం ఉన్న గవర్నర్‌పేట-2 డిపో ఉన్న స్థలం మొత్తం ఒకప్పుడు విజయవాడ బస్టాండ్, విజయవాడ-1 డిపో కూడా ఏర్పాటు చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఉన్న సమయంలో విజయవాడలో ప్రస్తుతం ఉన్న పండిట్ నెహ్రూ బస్టాండ్ నిర్మించి 1990లో ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత విజయవాడ-1 డిపోని కూడా అక్కడ కొత్త బస్టాండ్ ఆవరణలోనే ఏర్పాటు చేశారు. అప్పుడు పాత బస్టాండ్ ఉన్న ప్రాంతాన్ని గవర్నర్‌పేట-2 డిపోగా సిటీ బస్సుల కోసం పేరు మార్చారు.విజయవాడలో లులు మాల్‌కు కేటాయించాల నుకుంటున్న ఈ డిపో స్థలం కావాలంటూ ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్ ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెబ్తున్నారు. అలాగే లులు మాల్‌కు ఆ స్థలం ఇవ్వాలని ప్రభుత్వం కూడా ఆర్టీసీ ఎండీకి సూచించినట్లు తెలుస్తోంది.

# ఏపీలో ఆ ఉద్యోగుల సమ్మె.. అసలే వర్షాకాలం, ప్రజలకు ఇబ్బంది తప్పదా..

## పెద్ద సమస్యే వచ్చి పడిందే



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ సిబ్బంది ఆగస్టు 2 నుంచి సమ్మెకు సిద్ధమయ్యారు. వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు అందజేసింది. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. మరోవైపు, రాష్ట్రంలో ఆగిపోయిన 71 సాగునీటి ప్రాజెక్టుల పనులు తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జలవనరుల శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 2 నుంచి మున్సిపల్ సిబ్బంది సమ్మెకు సిద్ధమయ్యారు. వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడం లేదని.. అందుకే సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఈ నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసుల రంగనాయకులు, ప్రధాన కార్యదర్శి పోరుమావిళ్ల సుబ్బరాయుడు మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయంలో అడిషనల్ మున్సిపల్ డైరెక్టర్ మురళీకృష్ణగౌడ్‌కు సమ్మె నోటీసు అందజేశారు.ప్రధానంగా ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, ఆఫీసు సిబ్బందికి, పార్కు కూలీలకు జీతాలు పెంచడంతో పాటుగా పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటుగా డీఏలు, సరెండర్ లీవ్ ల ఎన్‌క్యాష్‌మెంట్ విడుదల చేయాలని.. రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ చెల్లించాలని కోరుతున్నారు. కార్మికులపై పనిభావరం ఎక్కువైందని.. ఆ సమస్యను పరిష్కరించడంపై ఫోకస్ పెట్టలేదన్నారు. ఈ సమస్యల్ని పరిష్కరించేందుకు ఆగస్టు 1 వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తెలిపింది.ఈ మేరకు 2వ తేదీ నుంచి సమ్మె చేస్తామని నోటీసులు ప్రస్తావించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం మొదలైందని.. ప్రజల ఆరోగ్యం పాడవకుండా కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలంటున్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె జరగకుండా చూడాలని కోరారు.ఢిల్లీలో రెండు రాష్ట్రాల సీఎంల భేటీ.. 'జల' అంశాలపై చర్చలు రాష్ట్రంలో ఆగిపోయిన 71 సాగునీటి ప్రాజెక్టుల పనులు మళ్లీ మొదలు కానున్నాయి. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆర్థికశాఖ కొన్ని ప్రాజెక్టులను నిలిపివేసింది. ఇప్పుడు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ పనులను తిరిగి ప్రారంభించనున్నారు. గతంలో 2024 ఏప్రిల్ 1 నాటికి పనులు మొదలు కానివి, లేదా 25% లోపు మాత్రమే పూర్తయిన ప్రాజెక్టులను ఆర్థికశాఖ నిలిపివేస్తూ మెమో ఇచ్చింది. అంటే, కొన్ని కారణాల వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులు ఇవి. అయితే, వాటిలో ముఖ్యమైనవి ఏవో గుర్తించారు. ఇప్పుడు అలాంటి 71 ప్రాజెక్టులను తిరిగి చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

# కలెక్టర్ కారుకు డ్రైవర్‌గా మారిన టీడీపీ ఎమ్మెల్యే..

## డ్రైవర్‌ను దించేసి మరీ, ఎందుకంటే!



అమరావతి : తిరుపతి జిల్లాలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కారును స్వయంగా నడిపారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ రాక సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళిన కలెక్టర్ వాహనం డ్రైవర్ ను దించేసి ఎమ్మెల్యే కారు నడపడం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటనకు రానున్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, కపిలతీర్థంలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజా వేదికలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.కలెక్టర్ కారుకు టీడీపీ ఎమ్మెల్యే డ్రైవర్‌గా మారారు.. జిల్లా కలెక్టర్ కారును ఎమ్మెల్యే స్వయంగా నడిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలెక్టర్ కారును నడిపారు. జిల్లా కలెక్టర్ తన ప్రభుత్వ కారులో ఉండగా డ్రైవర్‌ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దింపేశారు. జిల్లా కలెక్టర్ అధికారిక వాహనాన్ని నడిపారు. తిరుపతి జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రాక సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఇలా జరిగింది. బొజ్జల సుధీర్ రెడ్డి కలెక్టర్ కారు నడపడం చర్చనీయాంశమైంది. అయితే సుధీర్ రెడ్డి సరదాగానే కారు నడిపినట్లు చెబుతున్నారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తిరుపతి పర్యటనకు వెళ్తున్నారు. ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. ఆయన కపిలతీర్థంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే ప్రజా వేదికలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆయన ఉదయం విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో తూకివాకం గ్రామానికి వెళ్తారు. అక్కడ తిరుపతి కార్పొరేషన్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శిస్తారు.మధ్యాహ్నం 12.15 గంటలకు తిరుపతిలోని కపిలతీర్థం చేరుకుంటారు. అక్కడ కపిలేశ్వరస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారితో మాట్లాడతారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 3.45 గంటల వరకు పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు అలిపిరి వద్ద ఉన్న కంచి కామకోటి పీఠం మఠానికి వెళ్తారు. అక్కడ కంచి స్వాములతో సమావేశమవుతారు. సీఎం పర్యటన కోసం నలుగురు అదనపు ఎస్పీలు, పది మంది డీఎస్పీలు, 41 మంది సీఐలు, 288 హెచ్‌సీలు, 490 కానిస్టేబుల్, 86 మంది మహిళా పోలీసులు, 153 మంది హోంగార్డులు విధుల్లో ఉంటారు. తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లను టీటీడీ ఈవో శ్యామలరావు, కలెక్టర్ వెంకటేశ్వర్ వేర్వేరుగా పరిశీలించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలం, క్యూలైన్లు, చెప్పులు భద్రపరిచే కౌంటర్లు, పుష్కరిణి, జలపాతాన్ని ఈవో పరిశీలించారు. అధికారులకు కొన్ని సూచనలు కూడా చేశారు.

# టీడీపీ ఎమ్మెల్యే ఇంట తీవ్ర విషాదం.. సీఎం, మంత్రుల సంతాపం.. పరామర్శించిన కూటమి ఎమ్మెల్యేలు, నేతలు

అమరావతి : తిరుపతి జిల్లా టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి లక్ష్మీభారతి గారు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె వయస్సు 84 సంవత్సరాలు. ఈ వార్త తెలియగానే రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఇతర నేతలు ఆమె మృతికి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మీభారతి అంత్యక్రియలు వారి స్వగ్రామంలో జరగనున్నాయి.టీడీపీ తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఇంట విషాదం . నాని తల్లి లక్ష్మీభారతి చిత్తూరులోని స్వగృహంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శుక్రవారం ఉదయం 7.30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆమె వయస్సు 84 సంవత్సరాలు.. ఆమె పార్థివదేహాన్ని ప్రజల సందర్శన కోసం స్వగ్రామానికి తరలించారు. లక్ష్మీభారతి మరణంతో పులివర్తి నాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఆమె మరణ వార్త తెలియగానే పలువురు రాజకీయ నే, ప్రముఖులు ఆమెకు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు సంతాపాన్ని తెలియజేశారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, వీఎం థామస్, ఆరణి శ్రీనివాసులు, తుడా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి ఆమెకు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే నానిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇవాళ మధ్యహ్నం 2.30 గంటలకు లక్ష్మీభారతి అంత్యక్రియలు పులివర్తివారి పల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరుగుతాయని కుటు ంబ సభ్యులు తెలిపారు.పులివర్తి నాని తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. టీడీపీలో పలు కీలక పదవుల్లో కొనసాగారు.. 2019 ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతిలో 41,755 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. 2024 ఎన్నికల్లో మరోసారి చంద్రగిరి నుంచి టీడీపీ తరఫున పోటీచేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై 43,852 ఓట్ల మెజార్టీతో గెలిచారు.. తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అంతేకాదు పులివర్తి నాని తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో చంద్రగిరి నియోజకవర్గంతో పాటుగా




తిరుపతిలో కూడా ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలోను ఎస్వీ యూనివర్శిటీలో భద్రపరిచారు. ఈ క్రమంలో వాటిని పరిశీలించేందుకు వెళ్లిన పులివర్తి నానిపై దాడి కలకలం రేపింది.. ఆయనకు గాయాలు కూడా అయ్యాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

# ఆ తెలుగు యాడ్ నిజంగా అద్భుతంగా ఉంది సార్..

## మా రాష్ట్రానికి వచ్చేయండి.. నారా లోకేష్ ఆహ్వానం

అమరావతి :రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మహీంద్రా గ్రూప్ ఏపీలో ట్రక్కుల తయారీ పరిశ్రమను నెలకొల్పాలని ఆనంద్ మహీంద్రాను ఆహ్వానించారు. అలాగే, కర్ణాటకలో ఏరోస్పేస్ పార్క్ భూసేకరణ రద్దు కావడంతో, ఏపీలో 8 వేల ఎకరాల స్థలం, ప్రోత్సాహకాలు ఇస్తామని లోకేష్ ప్రకటించారు. దీనిపై కర్ణాటక మంత్రి స్పందిస్తూ, తమ రాష్ట్రంలోనే మెరుగైన వసతులు ఉన్నాయని తెలిపారు.ఏపీ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి కంపెనీలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం లేదు. తాజాగా మంత్రి లోకేష్ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. మహీంద్రా గ్రూప్ ఏపీలో టక్కుల తయారీ పరిశ్రమను నెలకొల్పాలని మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. మహీంద్రా గ్రూప్ అధినేత ఆనంద్ మహీంద్రా ను ఆయన ఆహ్వానించారు.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తామన్నారు. మహీంద్రా కొత్త ట్రక్కు ప్రకటనను ఆనంద్ మహీంద్రా %శ% (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ చూసిన మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు.. దానిని లోకేష్ రీపోస్ట్ చేస్తూ ఈ ఆహ్వానం పలికారు.ఆనంద్ మహీంద్రా #Mahindra FURIO 8 ట్రక్కుకు సంబంధించిన తెలుగు యాడ్‌ను ట్వీట్ చేశారు.



ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండి' అంటూ ఆ యాడ్‌కు క్యాప్షన్ రాశారు. తెలుగు యాడ్ కావడంతో మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు.'సార్ మీ తెలుగు యాడ్ చాలా బాగుంది.. ఈ ప్రకటన అందరికీ నచ్చుతుంది.. ఏపీలో మీ (మహీంద్రా) వాహనాలకు (ట్రక్కులకు) మంచి మార్కెట్ ఉంది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా తయారీ కర్మాగారాన్ని ఎందుకు ప్రారంభించకూడదు.. మా అత్యాధునిక ఆటోమోటివ్ ఎకోసిస్టమ్, పెద్ద మార్కెట్‌ను ఉపయోగించుకోండి. ఆంధ్రప్రదేశ్ ఒక సన్‌రైజ్ స్టేట్.. ఇక్కడ చాలా అవకాశాలు ఉన్నాయి.. మీ బృందాన్ని ఆహ్వానించి, ఆ అవకాశాలు ఏంటో వివరించి చెబుతాము' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.అంతకు ముందు కూడా మంత్రి లోకేష్ మరో ట్వీట్ కూడా ఆసక్తికరంగా మారింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఏరోస్పేస్ పరిశ్రమ కోసం పోటీ పడుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వం దేవనహళ్లిలో ఏరోస్పేస్ పార్క్ కోసం చేసిన భూసేకరణ ఉత్తర్వును రద్దు చేసింది. వెంటనే ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పందించారు.. ఏపీకి ఆహ్వానించారు. 8 వేల ఎకరాల స్థలం సిద్ధంగా ఉందని, ప్రోత్సాహకాలు కూడా ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్ విధానం చాలా ఆకర్షణీయంగా ఉంటుందని.. పరిశ్రమ పెద్దలు తమ రాష్ట్రాన్ని ఎందుకు ఎంపిక చేసుకోకూడదని ప్రశ్నించారు. దీనికి కర్ణాటక మంత్రి ఎంబీ పాటిల్ స్పందిస్తూ, తమ రాష్ట్రంలో మెరుగైన వసతులు ఉన్నాయని తెలిపారు. దేవనహళ్లిలో భూసేకరణ నిలిపివేసినప్పటికీ, మరోచోట ఎక్కువ భూమిని సిద్ధం చేస్తున్నామన్నారు. భూమితో పాటు, ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను కూడా అందిస్తామని..దేశంలో వైమానిక ఉత్పాదనలో 65 శాతం వాటా కర్ణాటకదే అన్నారు. ఏ పరిశ్రమనూ అంత సులువుగా వదులుకునేది లేదన్నారు. మరి ఏరోస్పేస్ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటవుతుంది అనేది ఆసక్తికరంగా మారింది.

# గూగుల్, మెటాకు ఈడీ నోటీసులు: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో విచారించనున్న ఈడీ




బెట్టింగ్ యాప్స్ కేసులో దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేసిన ఈడీ.. తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు సమన్లు పంపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్‌లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు. ఈ క్రమంలో విచారణలో భాగంగా గూగుల్, మెటాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయనేది ఈడీ ఆరోపణ. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది.తెలంగాణలో బెట్టింగ్స్ యాప్స్ వల్ల ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జూదాన్ని విచ్చలవిడిగా ప్రమోట్ చేయడంతో.. ప్రజలు కూడా ఆకర్షితులై.. వాటిలో డబ్బులు పెట్టి నష్టపోయారు. కొందరు లక్షలాది రూపాయలు కోల్పోయారు. దీంతో బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ప్రమోటర్స్‌గా ఉన్న సినీ సెలెబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. ఈసీఐఆర్ నమోదు చేసింది. ఇది పోలీసులు నమోదు చేసే ఎఫ్ఐఆర్ లాంటిదే. బెట్టింగ్ యాప్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడి గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో ఈడి దర్యాప్తు చెయ్యనుంది.ఇప్పటికే టాలీవుడ్ నటులు రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, అనన్య నాగళ్ల, నిధి అగర్వాల్, మంచు లక్ష్మీ, శ్రీముఖి వంటి వారిపై ఈడీ కేసుని నమోదు చేసి విచారణ చేస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌లో పాల్గొన్న 29మంది సెలెబ్రిటీలు, యూట్యూబర్స్ మీద ఈడీ విచారణ జరపనుంది. గతంలో వీరిపై సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఫిర్యాదులు అందాయి.

# పొలం పనులు చేస్తుంటే అదృష్టం చేతికి తగిలింది : కాసుల పంట పండింది



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి కర్నూలు జిల్లాలో వర్షాకాలం వచ్చిందంటే చాలు గ్రామస్తులు పొలాల్లోకి వెళ్లి వజ్రాల కోసం అన్వేషిస్తుంటారు. ప్రత్యేకంగా జొన్నగిరి, తుగ్గలి తదితర గ్రామాల్లోని ప్రజలు వజ్రాల కోసం పరుగులు తీస్తుంటారు. ఒక వజ్రం దొరికితే చాలు జీవితమే మారిపోతుందని భావిస్తారు. అందుకే అక్కడ ప్రజలు తొలకరి జల్లులు పడగానే పొలాలను జల్లెడ పడతారు. వజ్రాలు దొరికితే కొనుగోలు చేయడానికి వ్యాపారులు సైతం అక్కడ క్యూ కడుతుంటారు. తాజాగా రాష్ట్రంలో రెండు రోజులుగా పడుతున్న వర్షాలకు కర్నూలు జిల్లాలో వజ్రాల అన్వేషణ ఊపందుకుంది. ఒకే రోజు ఇద్దరు రైతులకు వజ్రాలు దొరకడంతో వారి ఆనదానికి అవధుల్లేవు.కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని తుగ్గలి మండలం జొన్నగిరి కి చెందిన దేవమ్మ అనే మహిళ పొలం పనులు చేస్తుండగా వజ్రం లభించింది. దొరికిన వజ్రాన్ని అనంతపురం జిల్లాకు చెందిన ఓ వజ్రాల వ్యాపారి ఐదు లక్షల రూపాయలకు కొనుగోలు చేశాడు. మరి కొన్ని గంటల వ్యవధిలోనే గిరిగట్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు కు మరో వజ్రం లభించింది. ఆ వజ్రం ఒక లక్ష 50 వేల రూపాయలకు అనంతపురం జిల్లాకు చెందిన వజ్రాల వ్యాపారి కొనుగోలు చేశాడు. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో వజ్రాలు లభ్యమవుతున్న సమాచారంతో వజ్రాల అన్వేషకులు భారీగా తరలివచ్చి వజ్రాల కోసం అన్వేషణ సాగిస్తున్నారు. ప్రస్తుతం దొరికిన వజ్రాలు రెండూ ఆ పొలం రైతులకే లభ్యం కావడం విశేషం. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఒకేరోజు రెండు వజ్రాలు దొరకడం విశేషం. ఈ దొరికిన రెండు వజ్రాలు అత్యంత విలువైనవిగా చెబుతున్నారు స్థానికులు. అయితే దొరికిన వజ్రాల విలువ రైతులకు అవగాహన లేక వాటిని తక్కువ ధరలకు వజ్రాల వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒకేరోజు రెండు గజాలు దొరకడంతో జొన్నగిరి ప్రాంతంలో వజ్రాల వేట ముమ్మరంగా సాగుతోంది.

# హైదరాబాద్ శివారులో 6 లైన్ హైవే..


## ఈ ప్రాంతంలోనే, భూసేకరణకు మంత్రి ఆదేశం



హైదరాబాద్: హైదరాబాద్ శివారు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు సర్కార్ సిద్ధమైంది. కొత్తగా 6 లైనే హైవే నిర్మాణానికి రెడీ అయింది. బాచుపల్లి-గండిమైసమ్మ మార్గంలో 6.9 కి.మీ. పొడవున ఆరు వరుసల రహదారిని నిర్మించనున్నారు. రూ. 135 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సెప్టెంబర్ మొదటి వారంలో శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు భూసేకరణ, అటవీ భూముల బదలాయింపు పనులను వేగవంతం చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, కనెక్టివిటీని మెరుగుపరచడంలో భాగంగా బాచుపల్లి-గండిమైసమ్మ మార్గంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగం పుంజుకుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. సచివాల యంలో శుక్రవారం జరిగిన సమీక్షలో.. సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అటవీ భూముల బదలాయింపు, రైతులు, స్థానికుల భూములకు పరిహారం అందించడం వంటి అంశాలపై దృష్టి సారిం చాలని సూచించారు.బాచుపల్లి-గండిమైసమ్మ మార్గంలో (మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు ఇంటర్మీడియట్ రింగ్ రోడ్డులో భాగం) చాలా చోట్ల కేవలం రెండు నుండి నాలుగు వరుసలు మాత్రమే ఉంది. ఈ మార్గం హైదరాబాద్-మెదక్-బోధన్ రోడ్డు స్టేట్ హైవే, ఎన్ హెచ్-9, ఎన్ హెచ్-44 లను కలుపుతుంది. ఈ ప్రాంతం గత కొన్నేళ్లుగా శరవేగంగా అభివృద్ధి చెందింది. బాచుపల్లి, బోరంపేట్, మల్లంపేట్, ప్రగతినగర్, నిజాంపేట్ వంటి ప్రాంతాలు ఐటీ కారిడార్‌కు దగ్గరగా ఉండటంతో జనాభా విపరీతంగా పెరిగింది. అనేక అంతర్జాతీయ పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పారిశ్రామిక యూనిట్లు ఈ మార్గంలో నెలకొన్నాయి. దీనివల్ల నిత్యం భారీగా వాహనాల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఇరుకు రోడ్లు ఈ పెరిగిన ట్రాఫిక్‌ను తట్టుకోలేకపోవడంతో ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించి, సురక్షితమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా 6 లైన్ రహదారిని ప్రతిపాదించారు.ఈ రహదారి అందుబాటులోకి వస్తే.. మియాపూర్, బాచుపల్లి, నిజాంపేట్, మల్లంపేట్, బోరంపేట్, గండిమైసమ్మ, బహదూర్‌పల్లి, దూలపల్లి, కొంపల్లి వంటి ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిత్యం ఈ మార్గంలో ఎలాంటి రద్దీ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ రహదారి విస్తరణ వల్ల వారికి మెరుగైన కనెక్టివిటీ పెరుగుతుంది. కూకట్‌పల్లి, మియాపూర్, బాచుపల్లి నుంచి ఐటీ కారిడార్‌కు వెళ్లే ఉద్యోగులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. గండిమైసమ్మ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్ళేవారికి ఇది కీలక మార్గంగా మారుతుంది. మల్లంపేట్ వద్ద ఓఆర్ఆర్‌ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్స్ నిర్మాణంతో అనుసంధానం మరింత మెరుగుపడుతుంది.బాచుపల్లి నుంచి గండిమైసమ్మ వరకు ఈ రహదారి పొడవు సుమారు 6.9 కిలోమీటర్లు. దీనిని రూ. 135 కోట్లతో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టులో అధునాతన డ్రైనేజీ వ్యవస్థలు, సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల నడక మార్గాలు కూడా భాగంగా ఉంటాయి, ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరుస్తుంది. బోరంపేట రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా 1.5 కి.మీ. దూరం రహదారి వెళుతుంది, దీనికి సంబంధించి అటవీ భూముల బదలాయింపు ప్రక్రియ కీలకమైనది. ఈ విస్తరణ పనులు పూర్తయితే, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయని అంచనా.

# హైదరాబాద్‌లో ఇక నీటి కొరత ఉండదు..

## జల మండలి కీలక నిర్ణయం.. 90 రోజుల యాక్షన్ ప్లాన్



హైదరాబాద్: హైదరాబాద్‌లో వేసవి వచ్చిందంటే చాలు నీటి కష్టాలు మొదలవుతాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జీహెచ్‌ఎంసీ నడుం బిగించింది. ఇంటికో ఇంకుడు గుంత పేరుతో 90 రోజుల ప్రణాళికను సిద్ధం చేసింది. దీని ద్వారా నగరంలో భూగర్భ జలాలను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు. మరి ఈ ప్రణాళిక ఎలా ఉండబోతోంది.. దీని కింద ఎన్ని ఇంకుడు గుంతలు నిర్మించనున్నారు.. వేసవి కాలం వస్తే చాలు.. హైదరాబాద్‌లో నీటి ఎద్దడి ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ నెల నుంచే వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ పెరుగుతుంటుంది. ఇక మే నెలలో డిమాండ్ పీక్స్‌కు పోతుంది. ఎంత భారీ వర్షాలు కురిసినా సరే.. హైదరాబాద్‌లో మాత్రం ప్రతి ఏటా వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య అలానే కొనసాగుతుంది. ఈ సమస్య శాశ్వత పరిష్కారినికి జీహెచ్‌ఎంసీ ప్రణాళికలు రెడీ చేస్తుంది. దీని కోసం 90 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దీనికి సంబం ధించిన పూర్తి వివరాలు..గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెట్రో వాటర్ బోర్డు ఒక కొత్త కార్యక్రమానికి సిద్ధమ వుతోంది. ఇప్పటికే ఈ బోర్డు.. నగరంలో డ్రైనేజీ పూడికలపై 90 రోజుల ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసింది. ఇప్పుడు ఇంటికో ఇంకుడు గుంత పేరుతో మరో 90 రోజుల ప్రణాళికను ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ముఖ్యంగా వెస్ట్ సిటీపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా.. ఇంకుడు గుంతల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు నిర్ణయించారు.ఇంటికో ఇంకుడు గుంత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడానికి శుక్రవారం జలమండలి అధికారులు ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలమండలి ఎండీ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో 90 రోజుల ప్రణాళికను రూపొందించామని తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలో భూగర్భ జలాలను పెంచే దిశగా ఈ ప్రణాళిక ఉంటుందని చెప్పారు. ఈ ప్రణాళికలో భాగంగా రానున్న 90 రోజుల్లో.. నగరవ్యాప్తంగా సుమారు 16 వేల ఇంకుడు గుంతలు నిర్మిస్తామని తెలిపారు.అధికారులు, ఎన్జీవోలు కలిసి ఇంకుడు గుంతల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తిస్తారని చెప్పుకొచ్చారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అపార్టుమెంట్లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను తెలియజేస్తారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. అంతేకాకుండా, నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్‌లను గుర్తించి ఇంజక్షన్ బోర్ వెల్ గా మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.నగరంలో వేసవి కాలానికి భూగర్భ జలాలు తగ్గిపోయి.. నీటి సమస్య ఏర్పడింది. గృహావసరాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తుంది. ఈ సమస్యను పరిష్కరించి.. ఇకపై భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. ఇందుకోసం ఇంటికో ఇంకుడు గుంత అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తామని చెప్పుకొచ్చారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయిని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జిమ్‌లో డ్రగ్స్, స్టెరాయిడ్స్.. ఆదిలాబాద్‌లో కలకలం!

హైదరాబాద్: ఆదిలాబాద్‌లోని ఓ జిమ్‌లో డ్రగ్స్ కలకలం రేపింది. పోలీసులు దాడి చేసి భారీగా డ్రగ్స్, స్టెరాయిడ్స్ స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తెప్పించిన డ్రగ్స్, విటమిన్ టాబ్లెట్స్‌ను అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ గంజాయి కొనుగోలు చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లతో సహా 86 మందిని అరెస్ట్ చేసింది. మల్నాడు కిచెన్ వ్యవహారంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న యజమాని సూర్యతో పాటు పలువురు ప్రముఖుల ఇళ్లల్లో డోర్ డెలివరీ చేసినట్లు సమాచారం.ఆదిలాబాద్ జిల్లాలో డ్రగ్స్ కలకలం సృష్టించాయి. ఓ జిమ్‌లో డ్రగ్స్ అందుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు శుక్రవారం దాడి చేశారు. మంచి బాడీ కావాలంటే ఇవి తీసుకోవాలంటూ అక్కడ కొందరు సూచించడంతో.. మారుమూల జిల్లాల్లోనూ ఈ డ్రగ్ కల్చర్ పెరుగుతోంది.ఆదిలాబాద్‌లోని ఓ జిమ్‌లో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయని తెలుసుకున్న పోలీసులు, మధ్యాహ్నం తర్వాత సోదాలు నిర్వహించారు. పోలీసుల దాడుల్లో భారీగా డ్రగ్స్, స్టెరాయిడ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తెప్పించిన డ్రగ్స్, స్టెరాయిడ్స్, విటమిన్ టాబ్లెట్స్ పేరున అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. జిమ్‌ను సీజ్ చేసిన పోలీసులు.. డ్రగ్స్ ఎక్కడి నుంచి తెప్పిస్తున్నారు అదే దానిపై ఆరా తీస్తున్నారు. దీని వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది.హైదరాబాద్‌లో కూడా ఇవాళ పలువురు సాఫ్టవేర్ ఇంజినీర్లను ఈగల్ టీమ్ అదుపులోకి తీసుకుంది. గచ్చిబౌలిలో ఈగల్ టీమ్ చేపట్టిన దకాయ్ ఆపరేషన్‌లో గంజాయిని కొనుగోలు చేస్తూ వీళ్లు పట్టబడ్డారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పలువురు డెంటల్ టెక్నీషియన్లు, విద్యార్థులు కూడా ఉండటం విశేషం. దాదాపు రెండు గంటల పాటు ఈగల్ టీమ్ నిర్వహించిన దకాయ్ ఆపరేషన్‌లో 86 మంది వరకు పట్టుబడ్డారు. బాయ్ బచ్చా ఆగయా అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు ఈగల్ గుర్తించింది.తెలంగాణలో డ్రగ్స్ కల్చర్‌పై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ డేగ కన్ను వేసి డ్రగ్స్ దందాను గుట్టు రట్టు చేస్తోంది. తాజాగా మల్నాడు కిచెన్ వ్యవహారం చాలా దూరం వెళ్లింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారుల కుమారులను సైతం అరెస్ట్ చేశారు. మల్నాడు కిచెన్ యజమాని సూర్య డ్రగ్స్ సప్లయర్స్‌తో కీలకంగా వ్యవహరించాడు. రెస్టారెంట్‌లతో పాటు పబ్స్‌కు కూడా డ్రగ్స్‌ను సప్లయ్ చేయడమే కాకుండా.. హైదరాబాద్‌లోని కొందరు ప్రముఖుల ఇళ్లకు సైతం డోర్ డెలివరీ చేశారనే సమాచారం ఉంది.

# ఆధార్ చెల్లదట.. ఓటర్‌కార్డే కావాలట, ఇదెక్కడి రూల్ సార్..!



హైదరాబాద్: తెలంగాణలో ఆసరా పింఛన్లు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు కొత్త నిబంధనలతో ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం అదనంగా అడుగుతుండటంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో రేషన్‌కార్డు, ఆధార్ వంటివి సరిపోగా.. స్థానికత, ఆదాయం నిర్ధారణకు ఈ కొత్త పత్రాలు అవసరమని అధికారులు చెబుతున్నారు. దీంతో అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, హెచ్ఐవీ, కిడ్నీ వ్యాధి బాధితులకు పెన్షన్లు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆసరా పింఛన్ పథకం కింద 42.96 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నారు. సాధారణ పింఛను నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,016 ఇస్తున్నారు. అయితే కొత్త పెన్షన్లు అప్లయ్ చేసుకునేందుకు అధికారులు కొర్రీలు పెడుతుండటంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పింఛన్ల దరఖాస్తుకు ప్రభుత్వం కొత్త నిబంధనలు అమలు చేస్తుండటంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న పత్రాలతో పాటు అదనంగా ఓటరు గుర్తింపు కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేయడంతో అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అనర్హులను ఏరివేయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నా, ఆచరణలో ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పింఛన్ల దరఖాస్తుకు గతంలో వృద్ధులకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకం అవసరమయ్యేవి. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్, ఒంటరి మహిళలకు విడాకుల పత్రం, చేనేత, గీత, బీడీ కార్మికులకు వృత్తి ధ్రువపత్రం జత చేస్తే పింఛన్లు మంజూరు చేసేవారు. ఇప్పుడు అదనంగా అడుగుతున్న ఓటరు గుర్తింపు కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.స్థానికతకు ఆధార్ సరిపోతుందంటున్నా, ఓటరు కార్డు కూడా కావాలని అధికారులు పట్టుబడుతున్నారు. చాలామంది వృద్ధులకు పాత ఓటరు కార్డులు ఎక్కడ పెట్టారో గుర్తుండక, కొత్తవి పొందడానికి ఇబ్బంది పడుతున్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ ద్వారా తహసీల్దార్లకు దరఖాస్తు చేయాల్సి వస్తోంది. ఆర్ఐలు విచారణ జరిపి, రేషన్‌కార్డు ఆధారంగా ఆదాయ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. అయితే, పింఛన్ల దరఖాస్తుకు రేషన్‌కార్డు సరిపోతుండగా, మళ్ళీ ఆదాయ ధ్రువీకరణ పత్రం అడగడం అనవసరపు భారంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది రోజులుగా ఈ రెండు పత్రాలు లేవని దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగడం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు నరకప్రాయంగా మారింది. శారీరక ఇబ్బందులతో పాటు ఆర్థిక భారం కూడా వారిపై పడుతోంది. పింఛన్ల దరఖాస్తులో ఓటరు ఐడీ, ఆదాయ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని డీఆర్‌డీఏ అధికారులు సూచించారని కిందిస్థాయి సిబ్బంది తెలిపారు. అధికారులు లబ్ధిదారుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, సరళమైన నిబంధనలను రూపొందించాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

# Biofuel or No Biofuel? India's Hamletian Energy Dilemma

India stands at an energy crossroads. With rising global instability and climate pressures, embracing biofuels like biodiesel and Sustainable Aviation Fuel offers a path to energy security, economic resilience and environmental leadership in a post-fossil fuel futureTo be, or not to be." Shakespeare's Hamlet posed his existential question centuries ago, but in the 21st century, India faces a similar fateful choice: whether to persist with an oil economy chained to imported fossil fuels, or to boldly embrace biofuels — especially biodiesel and Sustainable Aviation Fuel (SAF) — as the foundation of a more resilient, self-reliant future. The decision is not academic. It will shape the nation's economic security, public health, strategic autonomy, and it's standing in a world buffeted by both geopolitical conflict and climate crisis. The importance of alternatives to fossil fuel has been recognised the world over, and even the international bodies are making coordinated efforts to promote biofuel development and adoption. The Paris Agreement — a global treaty for limiting global warming — does emphasise transitioning to biofuels, substituting reliance on fossil fuels. Brazil's RenovaBio programme provides for an increase in biofuel production and consumption. Similarly, the UN Renewable Energy Agency encourages international cooperation in promoting biofuel production and trade.India, being a signatory to the Paris Agreement, has been actively following the commitments to address the issue of global warming and defined five goals (Panchamrit) — announced by the Prime Minister at COP 26 in Glasgow. The larger goal is to achieve net zero emissions by 2070 through identified action points. It is heartening to know that we have already achieved one goal before the scheduled date (50 per cent energy requirement from renewable energy) of 2030. India has also integrated green energy with its developmental agenda. Initiatives such as the "PM Jivan" scheme and the promotion of "One Ped Ma Ke Naam" are unique and prove the country's commitments to a better and cleaner future for the new generation. Indian effort and strategy can serve as a model for other developing countries.Recent Government data shows that our energy needs of more than 50 per cent are being met from non-fossil fuel resources. In this, solar-based power generation is emerging as a key player and contributor. Historically, India has long depended on imported crude, with over 85 per cent of its oil coming from abroad. This economic reality ties India's fate to the 'petrodollar' system: global oil transactions conducted in US dollars, a system that not only enriches oil-exporting countries but reinforces US financial hegemony. The consequences — India's economy remains hostage to supply disruptions, OPEC+ cartel manoeuvring, and the price shocks as a result of geopolitical turmoil. The 2022-23 energy crunch triggered by the Russia-Ukraine conflict, which sent oil prices and inflation soaring, is only the most recent reminder that dependence on mineral oil can inflict swift and severe pain. The US Government's new move to impose 100 per cent duties on countries that are importing oil from Russia reflects the vulnerability of countries like India who import a substantial quantity from Russia to meet their domestic demands. One has to wait and watch to understand the real implication of such a condition on our economy and geopolitical relationships.But the true cost of fossil fuels goes far beyond the market price at the pump. Our continued reliance on oil exacts invisible but massive tolls — polluted air, oil spills, respiratory illnesses, and the staggering reach of climate change. Globally, the International Monetary Fund estimated fossil subsidies (including hidden health and environmental costs) at a staggering $7 trillion in 2023. Such externalities are never reflected in the price of petrol, but the public pays for them all the same — in hospital wards, in lost crops, in balance-of-payments crises.It is true that as compared to fossil fuels including coal, oil, and natural gas, biofuels are definitely superior alternatives to counter the emerging challenges of climate change and deal with the arm-twisting tactics by the fossil fuel lobby. In addition, there are other advantages offered by biofuels such as environmental friendliness, easy biodegradability, availability in abundance, renewable nature and sustainability, besides being price competitive.Biofuels generally include solid biofuels (solid biomass, biochar), liquid biofuels (bioethanol, biodiesel), and gaseous biofuels (e.g. biogas, biohydrogen). Biofuels, such as ethanol, biodiesel, and biogas, are produced from renewable organic materials, including crops, algae, agricultural residues, and waste.Countries across the globe are taking steps to promote the usage of biofuel. The European Union has proposed to achieve 14 per cent renewable energy in transport by the year 2030, with strict sustainability criteria for biofuels. Countries like Brazil and India are investing heavily in ethanol and biodiesel programmes to reduce dependence on fossil fuels. India announced a biofuel policy in 2018 which allows the production of ethanol from damaged wheat, sugarcane, rotten potatoes, corn etc. and provides incentives for biorefineries. Its focus is to promote biodiesel production from non-edible oil seeds, used cooking oil and short-duration crops. It has advanced the ethanol blending targets in petrol to 20 per cent by 2025-26.

Biofuel Pathway: Sovereignty, Security, and Circular Prosperity

This is where biodiesel and SAF offer a transformative alternative. Rather than importing crude, biofuels can be produced right here in India from waste and residues: used cooking oil, acid oil from vegetable oil processing, palm oil effluent, and a mountain of agricultural waste. Biofuels insulate India from global oil shocks while powering a new economy rooted in local jobs, clean technology, and rural prosperity. Waste to Wealth is the new slogan — offering immense opportunities for new entrepreneurs and other stakeholders involved in last-mile collection and segregation. Circular economy — promotes India's vision of 'AtmaNirbhar Bharat' and "Gram Swaraj" — thereby fulfilling the aspirations of millions living in rural India by offering employment opportunities at the local level.Consider the numbers: India discards more than 1.5 million tonnes of used cooking oil and acid oil each year, much of it dumped unchecked, clogging drains and polluting rivers — or worse, illegally recycled into food, threatening public health. Properly processed, that very waste becomes valuable fuel.A single 1-million-tonne-per-year biodiesel plant can generate up to 7,000 direct and indirect jobs, primarily in rural and waste


# Courts to shed delays, reduce vacations and embrace reform

With over 70 per cent of all court cases involving Government entities and millions of cases pending across the country, the Centre's recent move to reduce litigation is a welcome first stepThe Central Government's intention to reduce the volume of court cases should be warmly welcomed. After all, 70 per cent of cases in the courts of the country involve the Governments, whether at the Centre or in the States. On the other hand, speeding up the hearing of cases and the passing of judgments also need to be expedited. The amount of time spent on each matter too needs to be recorded.This is perhaps not being done, and if that is the case, it is certainly not published, as it may embarrass some of the judges as well as advocates. Adjournments are the main cause of delays, and delays are the bane of justice. They are often used as tactics to slow down or even snuff out the progress of the hearings. At times, they are sought because the leading advocate of one or the other side is busy in another case in another court —maybe even in another city.For the ensuing waste of the court's time, a repeat court fee of, say, 50 per cent of the initial amount should be charged to the side that seeks the adjournment. When the client is debited for this fee, he would learn a lesson not to engage an advocate who is so busy as to be distracted by several other cases. The freedom to appeal upwards, again and again, should be



reduced. Some matters which began in a small cases court in, say, Mumbai have reached the apex court. Normally, one appeal to each side may be permitted. In special circumstances, perhaps two could be considered.Before a hearing begins in a matter, the judge should, in consultation with both the advocates, decide how much time each of them would be given. If either side exceeds their limit, they should have to pay extra fees — rather like in a journey by a taxi. Why should the court waste its time merely because an advocate is slow to think or express themselves, or keeps repeating themselves? As a layman, I am surprised that the litigant has to begin by submitting, usually, a lengthy affidavit.On the night before the first hearing, the judge reads and digests all that has been stated in that affidavit. In the hearing, the advocate verbally explains to the judge and the opposing advocate what is written in the affidavit. Is this not a repetitive procedure? Surely, it can be cut down? Once, I happened to get a chance to read an opinion on a matter by a Kolkata advocate as well as a London lawyer. I was surprised to see that the UK draft was written in about 300 words while the Indian one was longer, at over a thousand words. For us Indians, writing in English has not been the soul of wit. Since a great deal of legal work is written, this becomes an important area of check. Incidentally, judgments or orders are not always brief or terse.And what about the working hours of the courts themselves — or, more accurately, the duration of the court machinery? While one does not wish to be uncharitable, their Lordships across the country's courts taking off for vacations has begun becoming the topic of much talk.In a country whose justice system is clogged with pending cases whose number runs into a few crores, such judicial holidays need a relook. It is important to bear in mind that these longish and regular vacations for judges and senior lawyers is a practice from the British days — a period when there was no air-conditioning. The summer of the Indian plains was simply unbearable for most judges, and long vacations in the hill stations of Simla, Darjeeling, Ooty, or the cold valley of Kashmir was understandable — but not in today's age, when technology has made it possible to overcome many challenges of nature.The present hours of work in the country's courtrooms too are not encouraging, as far as utilisation of both time and manpower are concerned. Most courts begin their proceedings at 10:30 or thereabouts and conclude at 16:30 — i.e., working for six hours, but effectively five, because there is an hour off for lunch. Saturdays and Sundays are not counted here.With overburdened judges and a mountain of cases piling up by the day, it is high time a shift system was introduced in the judiciary. There is no reason why courts cannot work in shifts, reducing the workload on the judges and advocates, plus ensuring more employment opportunities for many unemployed lawyers and other associated staff.There are many advocates in the country who stand to gain by such a measure in the form of making the law and thereby, the country's legal system — accessible to the lower rungs of society.The latter point is too obvious to bear iteration here. The then Chief Justice of India, Y K Sabharwal, had in 2006 not mooted the idea of courts needing to work in dual shifts in order to reduce the workload. The accessibility of justice to the common folk of the country has to become the topmost priority for judicial reforms in the country.

# Pahalgam Attack: China's First Reaction On Terror Tag To The Resistance Front By US



In its first reaction to the US designating The Resistance Front, a proxy of Pakistan-based Lashkar-e-Tayyiba (LeT), as a foreign terrorist organisation for its involvement in the Pahalgam terror attack, China has said that it opposes all forms of terrorism."China firmly opposes all forms of terrorism and strongly condemns the terrorist attack that occurred on April 22. China calls on regional countries to enhance counterterrorism cooperation and jointly maintain regional security and stability," China's Foreign Ministry Spokesperson Lin Jian said.

Jian welcomed the efforts of the US in combating terrorist activities.On Thursday, the US designated The Resistance Front (TRF) as a Foreign Terrorist Organization (FTO) and Specially Designated Global Terrorist (SDGT)."Today, the Department of State is adding The Resistance Front (TRF) as a designated Foreign Terrorist Organization (FTO) and Specially Designated Global Terrorist (SDGT)," the US State Department said in a statement.On April 22, the terrorist attack in Pahalgam killed 26 civilians. It was the deadliest incident since the abrogation of Article 370 in 2019. The TRF had initially claimed responsibility but denied any involvement days later. The US has described the Pahalgam incident as the 'deadliest attack'."TRF, a Lashkar-e-Tayyiba (LeT) front and proxy, claimed responsibility for the April 22, 2025, Pahalgam attack, which killed 26 civilians. This was the deadliest attack on civilians in India since the 2008 Mumbai attacks conducted by LeT. TRF has also claimed responsibility for several attacks against Indian security forces, including most recently in 2024," the US state department added.Following the Pahalgam terrorist attack on April 22, India launched Operation Sindoor, striking nine terror infrastructure in Pakistan and in the Pakistan-occupied-Kashmir on May 7. In response, Pakistan tried to attack the border regions but India successfully neutralised drone, and missile attacks.India targeted runways, hangars, command and control centres, radar bases, missile sites and weapon storage areas. New Delhi also struck Pakistani military bases at Rafiqui, Murid, Rahim Yar Khan, Sukkur and Chunian while causing damage to the air bases in Skardu, Bholari, Jacobabad and Sargodha.

# Israel And Syria Agree To ceasefire: US Ambassador To Turkey

Israel and Syria have reached a ceasefire agreement, according to the U.S. envoy to Turkey. This comes after intense violence in a predominantly Druze region, resulting in over 300 casualties, Reuters reported.The conflict saw Israel launching airstrikes on Damascus and targeting government forces in the south, with the stated aim of safeguarding Syrian Druze, a minority group with members also in Lebanon and Israel.The Israeli embassy in Washington and the Syrian consulate in Canada have not yet commented on this development. Meanwhile, Syria's Sweida province has been experiencing turmoil for nearly a week due to clashes between Bedouin fighters and Druze factions. Earlier on Friday, an Israeli official mentioned that Israel would permit limited access for Syrian forces to the Sweida area for two days.Tom Barrack, the U.S. ambassador to Turkey, announced that both nations agreed to the ceasefire with backing from Turkey, Jordan, and neighbouring countries. He urged Druze, Bedouins, and Sunnis to disarm and collaborate with other minorities to forge a new Syrian identity. "We call upon Druze, Bedouins, and Sunnis to put down their weapons and together with other minorities build a new and united Syrian identity," Barrack stated on X.In response to ongoing instability in southwest Syria, Israel has allowed limited entry of Syrian internal security forces into the Sweida district for 48 hours. An unnamed official shared this information with reporters. Despite previous refusals to let Syrian troops deploy in the south, Israel granted this brief window to address renewed clashes.The Syrian presidency announced late Friday that authorities would send forces southward to end clashes. This move is part of broader political and security measures aimed at restoring stability and preventing further violence. Earlier attempts by Damascus involved deploying troops to quell fighting but faced accusations of violations against



the Druze community before withdrawing under Wednesday's truce.Israel had previously conducted more airstrikes on Sweida early Friday morning. The U.S., which played a role in securing an earlier truce between government forces and Druze fighters, noted that it seemed effective as per White House statements on Thurs day.Syrian leader Ahmed al-Sharaa accused Israel of attempting to divide Syria while pledging protection for its Druze minority. He has been working towards improving relations with the U.S., amidst these tensions. Describing Syria's new rulers as jihadists in disguise, Israel remains committed to defen ding the Druze community there.

# Hyderabad Rains: A problem beyond repair?




Hyderabad is one of the first developing metropolitan city in India, but there is this crucial problem with the drainage system here, which has been a root cause of several concerns. The same was on display last night while the city was hit by flash floods due to torrential rains.Hyderabad witnessed heavy rainfall on Thursday night, causing significant disruption across the city. The downpour, which began around 8 PM, continued late into the night, leading to waterlogging in several key areas including Mehdipatnam, Banjara Hills, Kukatpally, and LB Nagar. Roads quickly turned into streams, severely affecting traffic flow and stranding commuters for hours.Several low-lying areas were inundated, forcing residents to remain indoors. GHMC emergency teams were deployed to clear clogged drains and pump out stagnant water. In some places, vehicles were seen submerged up to the windows, and many motorists were forced to abandon their vehicles on flooded roads.Social media was flooded with visuals of overflowing nalas, fallen trees, and delayed cab services. Despite the chaos, no major casualties were reported. The IMD had issued a yellow alert for Hyderabad, warning of more rain over the weekend.With extreme urbanisation and poor city planning flooding has been a major cause of concern in recent years, and it has to be seen how the government would deal with the situation.Chief minister Revanth Reddy Came up with a comprehensive solution in the form of restoring the rivers through HYDRAA and it has to be seen if this would prove effective.


# Is Artificial Intelligence Killing Internet? Whats Happening?

Artificial intelligence is a boom to the industry but the issue is with the kind of logistical and technological challenges that come with it for the human workforce.There is a growing debate about how AI is changing the way we use the internet. Some people believe AI tools like Google's AI Overview, OpenAI's Operator, and Perplexity's Comet are hurting the open web.These tools give users quick answers without sending them to the original websites. Because of this, news sites, blogs, and online creators are losing traffic. With fewer visitors, they may earn less money and have a harder time surviving.Critics say this is a big




problem. They fear that if fewer people visit websites, the open internet—where anyone can post, share, and find information might slowly disappear. They also worry that AI could decide what information people see, which might limit different opinions and sources. However, supporters of AI say this is the future of the internet. They believe AI is making it easier for users to get answers faster and more easily. They also think creators will find new ways to share their content and stay relevant.As AI becomes more popular, the challenge is to find a balance helping users get useful answers while also supporting the creators and websites that keep the internet alive. The discussion is ongoing.







# "అసలు మారడు ఈ మామ!".. నవ్వులు పూయించిన పాక్ మాజీ ప్లేయర్!



కొన్ని విషయాలు కాలంతో మారవు అంటారు. దానికి ఉదాహరణగా పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ వికెట్ కీపింగ్‌ను చెప్పవచ్చు. సుమారు 15 సంవత్సరాల క్రితం కమ్రాన్ అక్మల్ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ప్రధాన వికెట్ కీపర్‌గా ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న మాజీ ఆటగాళ్ల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో కమ్రాన్ అక్మల్ చేసిన ఒక పని, అభిమానులను మళ్లీ 2010ల నాటికి తీసుకెళ్లింది. అప్పుడు, ఇప్పుడు ఒకే విధంగా కమ్రాన్ అక్మల్ చేసిన పొరపాట్లను పోల్చి అతడిని ఆటపట్టిస్తున్నారు.ఇంగ్లాండ్‌లో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఇంగ్లాండ్ ఛాంపియన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు వికెట్ కీపర్‌గా కమ్రాన్ అక్మల్ బరిలోకి దిగినప్పుడు అభిమానులు అతను పొరపాటు చేస్తాడని ఎదురుచూశారు. వారిని అక్మల్ నిరాశపరచలేదు.ఇంగ్లాండ్ జట్టు 161 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు.. ఆటలోని ఆరో ఓవర్‌ను స్పిన్నర్ షోయబ్ మాలిక్ వేశాడు. అప్పుడు బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లాండ్ ఆటగాడు బిల్ మస్టర్డ్ క్రీజు వదిలి బంతిని బాదడానికి ప్రయత్నించాడు. కానీ బంతి అతన్ని ఏమార్చి, వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ చేతుల్లోకి చేరింది.బిల్ మస్టర్డ్ క్రీజు వదిలి బయటకు రావడంతో కమ్రాన్ అక్మల్‌కు సులువుగా స్టంపింగ్ చేసే అవకాశం వచ్చింది. కానీ అక్కడే ఆసక్తికరమైన సంఘటన జరిగింది. చేతికి వచ్చిన బంతిని లడ్డులా పట్టుకుని స్టంపింగ్ చేయకుండా కళ్లు మూసి ఆట ఆడాడు కమ్రాన్ అక్మల్. బంతి కమ్రాన్ అక్మల్ గ్లవ్స్‌కు తగిలి జారిపోవడంతో, మస్టర్డ్ నెమ్మదిగా క్రీజులోకి తిరిగి వచ్చాడు. ఈ పొరపాటు, అక్మల్ తన ఆట రోజుల్లో చేసిన అనేక పొరపాట్లను అభిమానులకు గుర్తు చేసింది.ఈ సంఘటనను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లతో హోరెత్తించారు. ఒక అభిమాని, "2010ల జ్ఞాపకాలను తిరిగి మాకు తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు కామి భాయ్" అని పోస్ట్ చేశాడు. మరొకరు "ఇది చూస్తుంటే నాకు 14 ఏళ్లు వెనక్కి వచ్చినట్లు అనిపిస్తుంది, కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు" అని కమ్రాన్ అక్మల్‌ను ఆటపట్టించారు. ఇంటర్నెట్‌లో మీమ్ క్రియేటర్లకు ఇది ఒక పెద్ద విందుగా మారింది.కమ్రాన్ అక్మల్ చేసిన ఈ సాయం వల్ల రెండో అవకాశం పొందిన బిల్ మస్టర్డ్, దానిని బాగా ఉపయోగించుకుని అర్ధ సెంచరీ సాధించి, మొత్తం 58 పరుగులు చేసి పాకిస్థాన్ జట్టుకు ఒత్తిడిని పెంచాడు. అయినప్పటికీ కెప్టెన్ మహమ్మద్ హఫీజ్ అద్భుతమైన అర్ధ సెంచరీ, ఇతర బౌలర్ల అద్భుతమైన బౌలింగ్ పాకిస్తాన్ జట్టును కాపాడాయి. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొత్తంగా పాకిస్థాన్ జట్టు మ్యాచ్‌లో గెలిచినప్పటికీ, కమ్రాన్ అక్మల్ తన వంతుగా అభిమానులకు ఒక 'టైమ్ మెషీన్' ప్రయాణం ఇచ్చి, పాత జ్ఞాపకాలను రేపి, కడుపుబ్బా నవ్వించాడు. కమ్రాన్ భాయ్, మీరు నిజంగా మారనే లేదు!

# వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం.. ఎందుకు?


టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది.యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు.విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా '%ూ%' జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది.

# పెళ్లి విషయంలో కుండబద్దలు కొట్టిన శ్రీలీల



టాలీవుడ్‌లోప్రస్తుతం మంచి ఫామ్ తో పాపులారిటీ పొందిన యంగ్ హీరోయిన్ శ్రీలీల. వరుస అవకాశాలతో బిజీగా మారిన ఆమె, గ్లామర్‌తో పాటు డాన్సింగ్ స్కిల్స్‌తోనూ యూత్ మనసు దోచుకుంది. పెళ్లిసందడి తో ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల, ధమాకా, గుంటూరు కారం వంటి సినిమాలతో క్రేజ్ పెంచుకుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్ సింగ్', స్టార్స్ సినిమాలలో స్పెషల్ సాంగ్స్ లాంటి ఆఫర్స్ తో బిజీగా ఉంది.ఒకవైపు సినిమాల్లో దూసుకుపోతున్నప్పటికి, మరోవైపు ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పుకార్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ యాక్టర్ కార్తీక్ ఆర్యన్‌తో ఆమె ప్రేమలో ఉందన్న వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీలీల, తన వ్యక్తిగత జీవితం గురించి ఓపెన్‌గా మాట్లాడింది. ఆమె వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి."నాకు ఇప్పుడే 24 సంవత్సరాలు. నా జీవితంలో పెళ్లి అనేది 30 ఏళ్ల తరువాతే జరుగుతుంది. అప్పటివరకు నన్ను పెళ్లి గురించి ఎవరూ అడగవద్దు. ఇంకా ఎన్నో కలలతో కెరీర్‌ను నిలబెట్టుకోవాలని ఉంది. అబ్బాయిల గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదు. పైగా నేను ఎక్కడికెళ్లినా మా అమ్మతోనే ఉంటాను. %ఖూ% ట్రిప్‌కి కూడా ఆమెతోనే వెళ్లాను. అలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడడం ఎలా సాధ్యమవుతుంది?" అని చెప్పిన శ్రీలీల స్పష్టంగా తన వైఖరిని వెల్లడించింది.'ప్రస్తుతం నేను లవ్‌లో ఉన్నానని చాలా మంది అనుకుంటున్నారు. కానీ నిజంగా అలాంటిదేం లేదు. నాపై వచ్చిన పుకార్లన్నీ అసత్యం. ఎప్పుడూ అమ్మ అండతోనే ఉంటాను. ఈ సమయంలో కెరీర్ మీద ఫోకస్ చేయడమే నాకు ముఖ్యం. ప్రేమకు సంబంధించి ఎవరితోనూ సంబంధం లేదు. గోల్స్ ఉన్నాయి.. వాటిని సాధించాకే వ్యక్తిగత విషయాలు ఆలోచిస్తా అంటూ అమ్మడు ఒక క్లారిటీ అయితే ఇచ్చేసింది.ఇక ఆమె ఈ వ్యాఖ్యలతో, కార్తీక్ ఆర్యన్‌తో ఉన్న రిలేషన్‌పై కొనసాగుతున్న రూమర్స్‌కు ముగింపు పలుకుతుందా అనే చర్చ కూడా మొదలైంది. అయితే, నెటిజన్లు మాత్రం ఈ వ్యాఖ్యల్ని కూడా మరో కోణంలో విశ్లేషిస్తున్నారు. సినిమాల్లో యాక్టివ్‌గా ఉండే హీరోయిన్‌పై ఇలా వార్తలు రావడం సర్వసాధారణమే అంటున్నారు. అయితే శ్రీలీల మాత్రం తన ప్రయాణాన్ని సీరియస్‌గా తీసుకుని, వ్యక్తిగత విషయాలకి బ్రేక్ ఇచ్చేలా కన్పిస్తుంది. మొత్తానికి, తన జీవితంపై వస్తున్న వదంతులకి శ్రీలీల స్పష్టతనిచ్చినట్లు భావిస్తున్నారు. మరి ఇప్పటికైనా బాలీవుడ్ రూమర్స్ ఆగుతాయో లేదో చూడాలి.

# దేవర ఖాతాలో మరో రికార్డు



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజైన ఈ సినిమా మొదట మిక్స్ టాక్ తెచ్చుకున్నా ఆ తర్వాత మంచి కలెక్షన్లను సాధించి బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ గా నిలిచింది. మరీ ముఖ్యంగా దేవర సినిమా ఓపెనింగ్స్ తోనే రికార్డులు బ్రేక్ చేసింది. లాంగ్ రన్ లో రూ.400 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది దేవర.ఎన్టీఆర్ ఖాతాలో మరో హిట్ గా నిలిచిన దేవర థియేట్రికల్ రన్ పూర్తయ్యాక ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఆడియన్స్ కు అందుబాటులోకి వచ్చింది. అయితే దేవర సినిమా కేవలం థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా సెన్సేషనల్ హిట్ ను అందుకుంది. ఓటీటీలోకి వచ్చిన కొత్తల్లో దేవర ఎన్నో రికార్డులను సృష్టించింది. ఆ టైమ్ లో అత్యధిక వ్యూస్ ను రాబట్టిన ఇండియన్ మూవీగా కూడా దేవర నిలిచింది.అంతేకాదు ఓటీటీలో రిలీజైన టైమ్ లో గ్లోబల్ టాప్ 10 ర్యాంకింగ్స్ లో మూడు వారాల పాటూ నిలిచిన ఈ సినిమా వ్యూ అవర్స్ విషయంలోనూ మంచి నెంబర్స్ ను నమోదు చేసుకుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి దేవర సినిమా వార్తల్లో నిలిచింది. తాజా అప్డేట్ ప్రకారం దేవర సినిమా 16.1 మిలియన్ వ్యూస్ తో నెట్‌ఫ్లిక్స్ లో అత్యధికంగా చూసిన తెలుగు సినిమాల్లో ఒకటిగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ ఎన్టీఆర్ క్రేజ్ వల్లే దేవర సినిమా ఈ స్థాయి విజయాన్ని అందుకుంటుందని అంటున్నారు.తండ్రీ కొడుకులుగా ఎన్టీఆర్ డ్యూయెల్ రోల్ లో కనిపించిన దేవర మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా, సైఫ్ అలీఖాన్ ఈ సినిమాలో విలన్ గా నటించారు. దేవర సినిమాకు అనిరుధ్ రవిచందర్ ఇచ్చిన సంగీతం అందరినీ ఉర్రూతలూగించింది. దేవర భారీ సక్సెస్ లో అనిరుధ్ సాంగ్స్, బీజీఎం కీలక పాత్ర పోషించాయి. దేవర సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలందుకున్న ఎన్టీఆర్, ఆ సినిమాకు సీక్వెల్ గా దేవర2 కూడా చేయనున్న సంగతి తెలిసిందే.

# కర్మను అనుసరిస్తున్న యంగ్ హీరోయిన్?



చాలా మంది విధిని మార్చగలమని భ్రమిస్తారు. తాము ఏది అనుకుంటే అదే నడుస్తుందని కలలు కంటారు. కానీ చివరిగా.. అవన్నీ కల్లలు అని ప్రూవ్ అవుతుంది. పైనుంచి ఒక బిగ్ బాస్ మానవ ప్రపంచాన్ని ఆపరేట్ చేస్తుంటాడు. అతడి ఆశీర్వాదం లేనిదే మోక్షం దక్కదని ఆధ్యాత్మిక గురువులు, భక్తులు చెబుతుంటారు. అయితే విధిని సైతం మార్చాలని ప్రయత్నించే దురంధరులకు ఈ సంఘంలో కొదవేమీ లేదు.కానీ అంతిమంగా ప్రతి దురంధరుడు ఒక నిజం తెలుసుకుంటాడు. ఆ తర్వాత గౌతమ బుద్ధుడిలా మారతాడు. జైనుడిలా వెజిటేరియన్ మాత్రమే తింటాడు. ఇప్పుడు ఇదే కేటగిరీలో కర్మ సిద్ధాంతాన్ని నమ్మే ఒక టాలీవుడ్ హీరోయిన్ చెప్పిన విషయాలు ఆశ్చర్యపరిచాయి. తాను కర్మ ప్రిన్సిపల్ ని నమ్ముతానని, కర్మ సిద్ధాంతాన్ని నమ్మేప్పుడు కచ్చితంగా జ్యోతిష్య శాస్త్రాన్ని, న్యూమరాలజీని కూడా నమ్ముతానని చెప్పింది. అయితే చాలా చిన్న వయసులో ఇలాంటి ఒక గొప్ప విషయాన్ని ఆకలింపు చేసుకున్న ఆ యువనటి ఎవరో తెలుసా?నిస్సందేహంగా నిధి అగర్వాల్. ఉత్తరాది అమ్మాయి. టాలీవుడ్ లో అక్కినేని హీరోలతో కెరీర్ ప్రారంభించి చాలా దూరం ప్రయాణించింది. ఇప్పుడు ఈ బ్యూటీ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటించింది. వీరమల్లు ఈ నెల 24న థియేట్రికల్ గా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో తాను కర్మ ప్రిన్సిపల్ ని అనుసరిస్తానని హోస్ట్ తో వెల్లడించింది. తినే ఆహారంలోను వెజిటేరియన్ కి నార్తర్న్ డిషెస్ కి ప్రాధాన్యత ఉంటుందని తెలిపింది. అలాగే తన పేరులో అక్షరాలను న్యూమరాలజీ ప్రకారం ఎంపిక చేసుకున్నానని కూడా నిధి వెల్లడించింది.ఇక నిధి వర్కవుట్లు, ఆహార అలవాట్లు తనలో మెరుపులకు కారణం. నియమ నిష్ఠలతో జీవనం సాగిస్తుంది గనుకనే నిధి అంత బ్యూటిఫుల్ లుక్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. బాలీవుడ్ లో హేమమాలిని, ఆమె కుమార్తెలు, మీరా రాజ్ పుత్, అనుష్క శర్మ- విరాట్ కోహ్లీ సహా చాలా మంది కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతారు. సంఘంలో మెజారిటీ మేధోవర్గాలు భగవద్గీతను అనుసరిస్తున్నారు.

# నిజాయితీ వల్లే ఆ హీరోని ఎంపిక చేశా



కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ అమరన్ సినిమాతో మంచి హిట్ అందుకున్నారు. అమరన్ సినిమా రూ.100 కోట్లు కలెక్ట్ చేసి శివ కార్తికేయన్ కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా తర్వాత శివ కార్తికేయన్ క్రేజ్, మార్కెట్, డిమాండ్ అన్నీ పెరిగిపోయాయి. అమరన్ ఇచ్చిన సక్సెస్ జోష్ లో వరుస సినిమాలను లైన్ లో పెట్టారు శివ కార్తికేయన్.ప్రస్తుతం ఫుల్ ఫామ్ లో ఉన్న శివ కార్తికేయన్ పలు సినిమాల్లో నటిస్తూ బిజీబిజీగా ఉన్నారు. అందులో భాగంగానే లేడీ డైరెక్టర్ సుధా కొంగరతో ఓ సినిమా చేస్తున్నారు శివ. సుధా కొంగర గురించి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి కొత్తగా పరిచయం అక్కర్లేదు. సూరరై పొట్రు సినిమాతో దేశ వ్యాప్తంగా మంచి ప్రశంలందుకున్న ఆమె ఇప్పుడు శివ కార్తికేయన్ తో సినిమా చేస్తున్నారు.పరాశక్తి అనే టైటిల్ తో తెరెక్కుతున్న ఈ సినిమాలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రల్లో నటించనుండగా డాన్ పిక్చర్ బ్యానర్ పై ఆకాష్ భాస్కరన్, తిరుచరాపల్లి పరాశక్తి సినిమాను భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి మొన్నా మధ్య మేకర్స్ టీజర్ రిలీజ్ చేయగా ఆ టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివ కార్తికేయన్ ను సెలెక్ట్ చేసుకోవడానికి గల కారణాన్ని సుధా కొంగర రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సినిమాలో తాను రాసుకున్న పాత్రకు శివ కార్తికేయన్ సరిగ్గా సరిపోతాడని, పక్కింటి అబ్బాయి లుక్ లో కనిపించే శివ సిన్సియారిటీ, అతనికుండే క్లారిటీ సినిమాలో తన హీరో పాత్రకు దగ్గరగా ఉంటాయని, అందుకే శివ కార్తికేయనే ఈ సినిమాకు సరైన ఎంపిక అని అతన్ని తీసుకున్నట్టు సుధా కొంగర తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM